
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 7 | శుక్రవారం 2 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# మూసీకి మహర్దశ

- రూపురేఖలు మార్చే బృహత్ ప్రణాళిక ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ పునరుజ్జీవనానికి ప్రభుత్వ కార్యాచరణ.. మార్చి 31 డెడ్‌లైన్
- ప్రాజెక్టుకు ఏడీబీ రూ.4 వేల కోట్ల రుణం.. గోదావరి జలాల తరలింపు
- గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహం ఏర్పాటుకు ప్రణాళిక
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**


హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో అత్యంత కీలకమైన మూసీ నది పునరుజ్జీవనంపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. మార్చి 31వ తేదీలోగా ప్రాజెక్టు అంచనాలు పూర్తి చేసి, టెండర్లు పిలవడం ద్వారా అభివృద్ధి పనులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై జోక్యం చేసుకున్న సీఎం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ప్రభుత్వ విస్తృత లక్ష్యాలను, ప్రణాళికలను సభ్యులకు వివరించారు. ఈ బృహత్ ప్రాజెక్టు కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించిందని, కేంద్రం నుంచి కూడా అవసరమైన అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా గోదావరి నుంచి 20 టీఎంసీల నీటిని తరలించి, అందులో 15 టీఎంసీలను నగర తాగునీటి అవసరాలకు, మిగిలిన 5 టీఎంసీలతో మూసీలో నిరంతరం శు ద్ధమైన నీరు ప్రవహించేలా చూ స్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టులో భాగంగా గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పొడవున ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు సీఎం చెప్పారు. దీంతో పాటు, బాపూ ఘాట్ వద్ద మూసా–ఈసా నదుల సంగమ ప్రదేశంలో 'ఎ' ఆకారంలో 'గాంధీ సరోవర్' అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడే ప్రపంచంలోనే అత్యంత

- మిగతా3లో

## భూ వివాదాల పరిష్కారమే

# ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

- గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం ఫొటోలతో భూమి హక్కు పత్రాల పంపిణీ చేశారు
- నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు
- తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చాం
- రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక
- రీ సర్వే పూర్తైన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించాం
- జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీవ్యాప్తంగా పట్టాదారు పాసుపు స్తకాల పంపణీపై ముఖ్యమంత్రి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రికి రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా మత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటా.. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఒకరోజు పాల్గొంటానని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటోలతో భూమి హక్కు పత్రాలను పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. రీ సర్వే పూర్తైన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించామని పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి

- మిగతా3లో

## జగన్ హయాంలో అమరావతిని

# పట్టించుకోలేదు

- రాజధాని పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని స్పష్టం
- రూ.48 వేల కోట్లకు 2019లో టెండర్లు పిలిచాం
- రూ.9 వేల కోట్ల విలువైన పనులు జరిగాయని వెల్లడి
- గత ప్రభుత్వం రూ.3000కోట్ల చెల్లింపులను పెండింగ్‌లో పెట్టింది



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) నేలపాడులో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయలను రూపకల్పన చేయనుంది సీఆర్డీఏ. ఈ క్రమంలో నేలపాడు, మల్కాపురం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. నేలపాడు గ్రామంలో మౌలిక

-మిగతా3లో

## కర్నాటక గాలి జనార్ధన్‌రెడ్డిపై

# కాల్పుల కలకలం

- బళ్లారిలో ఎమ్మెల్యే భరత్‌రెడ్డి సన్నిహితుడి కాల్పులు
- గన్‌మన్ తుపాకీ లాక్కుని కాల్చిన సతీష్‌రెడ్డి
- 8 రౌండ్ల కాల్పులు.. తప్పించుకున్న జనార్ధన్‌రెడ్డి
- ఇరువర్గాల పరస్పర కాల్పులు, ఒకరు మృతి
- ఒకరి మృతి: సతీష్‌రెడ్డికి గాయాలు, ఆస్పత్రికి తరలింపు



**అంకుశం ప్రతినిధి అనంతపురం జనవరి 2**

కర్ణాటక మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. గురువారం రాత్రి బళ్లారిలో హవంబావి ప్రాంతంలోని ఆయన ఇంటి వద్దే బళ్లారి నగర ఎమ్మెల్యే భరత్‌రెడ్డి సన్నిహితుడు సతీశ్‌రెడ్డి కాల్పులు జరిపాడు. అయితే జనార్ధన్‌రెడ్డి తప్పించుకున్నారు. ఈ ఘటనతో బళ్లారిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గాలి జనార్ధన్‌రెడ్డి, బళ్లారి రూరల్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బళ్లారిలోని ఎస్పీ సర్కిల్‌లో మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ఈనెల 3న ఏర్పాటు చేయనున్నారు. నగరవ్యాప్తంగా ఫ్లెక్సీలు కడుతున్నారు. ఈ క్రమంలోనే గురువారం సాయంత్రం హవ్వబావి ప్రాంతంలోని జనార్ధన్‌రెడ్డి ఇంటి ప్రహరీకి కూడా సతీశ్‌రెడ్డి దగ్గరుండి ఫ్లెక్సీలు కట్టిస్తున్నాడు. జనార్ధన్‌రెడ్డి అనుచరులు అడ్డుచెప్పారు. ప్రహరీకి వద్దని, బయట కట్టుకోవాలని సూచించారు. సతీశ్‌రెడ్డి వినకుండా కుర్చీ తెప్పించుకుని జనార్ధన్‌రెడ్డి ఇంటి

- మిగతా2లో

# కొండగట్టు క్షేత్రానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. రేపు పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం

- మిగతా3లో

# ఏపీలో కొత్తగా నాలుగు విద్యుత్ ప్లాంట్లు

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యకు చెక్ పెట్టేస్తోంది! రాష్ట్రంలో కొత్తగా నాలుగు చోట్ల చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు రానున్నాయి. విశాఖ, గుంటూరు తర్వాత ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ ప్లాంట్లు కొలువుదీరనున్నాయి. దీనితో పర్యావరణానికి మేలుతో పాటు, విద్యుత్ అవసరాలు తీరనున్నాయి. ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసేలా నాలుగు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకున్నారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారాయణ, ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై డిస్కంల అధికారులు, ప్లాంట్ల నిర్వాహకులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం కొత్తగా ఏర్పాటుచేస్తున్న నాలుగు ఘన వ్యర్థాల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నుంచి వచ్చే కరెంటును డిస్కంలు కొనుగోలు చేస్తాయి. దీనివల్ల రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా పెరుగుతుంది.ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులలో ఇప్పటికే ఇలాంటి ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో కొత్త ప్లాంట్లు రానున్నాయి. ఈ ప్లాంట్లు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఈ కొత్త ప్లాంట్లు పూర్తయితే, రాష్ట్రంలో రోజుకు 7వేల టన్నుల ఘన వ్యర్థాలను విద్యుత్తుగా మార్చవచ్చు. ఇది పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం అనేది ఒక ఆధునిక పద్ధతి. దీనివల్ల చెత్తను పారవేయడం సులభం అవుతుంది. అలాగే, కరెంటు కూడా ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రక్రియలో, వ్యర్థాలను కాల్చి లేదా ఇతర పద్ధతుల ద్వారా వేడి చేసి, ఆ వేడితో టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. 'వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, రాష్ట్రానికి అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చవచ్చు' అన్నారు మంత్రి నారాయణఈ ప్రాజెక్టులు సకాలంలో



పూర్తయ్యేలా చూస్తాం.. డిస్కంలు, ప్లాంట్ల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలి' అన్నారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న నాలుగు కొత్త ప్లాంట్లకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు ఒక్కో ప్లాంట్ ఏర్పాటుకు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే పట్టణ, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల నుంచి వచ్చే 7,500 టన్నుల వ్యర్థాలలో 7,000 టన్నులు ఈ ప్లాంట్లకు వెళ్తాయన్నారు. మిగిలిన 500 టన్నుల వ్యర్థాల నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఈ ప్లాంట్ల నిర్మాణం వచ్చే రెండేళ్లలో పూర్తవుతుందని.. మార్కెట్ వ్యర్థాల నిర్వహణకు ఏడు ప్లాంట్లు, విశాఖ, విజయవాడ, తిరుపతిలో మూడు ఈ-వేస్ట్ ప్లాంట్లు, మరో మూడుచోట్ల చికెన్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలుస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.ఈ కొత్త విద్యుత్ ప్లాంట్లు వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. దీనివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుంది. ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుంది. ఈ ప్లాంట్లు పూర్తయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరడంతో పాటు, వ్యర్థాల నిర్వహణ సమస్య కూడా పరిష్కారం అవుతుంది. ఈ-వేస్ట్ ప్లాంట్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయడానికి ఉపయోగపడతాయి. చికెన్ వేస్ట్ ప్లాంట్లు మాంసం వ్యర్థాలను ఉపయోగించుకుంటాయి. ఈ విధంగా, రాష్ట్రం వ్యర్థాల నిర్వహణలో ఒక ముందడుగు వేస్తోంది.

# వైసీపీకి మరో తలనొప్పి

**ఏలూరు :** వైఎస్ఆర్‌సీపీకి దేవుడే దిక్కయ్యాడు. అది కూడా హిందూ దేవుళ్లే దిక్కయ్యారు. ఎందుకంటే రాజకీయాలు చేయడానికి. ఎక్కడ ఏ చిన్న అంశం జరిగినా పెద్దవివాదం చేసేందుకు వచ్చేస్తున్నారు. ఆ వివాదంతో హిందువుల్ని తమ వైపు తిప్పుకోవాలని అనుకుంటున్నారేమో కానీ.. వారు దేవుడితో చేస్తున్న రాజకీయమే హైలెట్ అవుతోంది. ఓ క్రిస్టియన్ నేతృత్వంలో ఉన్న పార్టీ హిందువుల్ని.. హిందూ దేవుళ్లను చులకన చేయాలని చూస్తోందన్న ఆరోపణలకు కారణం అవుతోంది. కానీ వైసీపీ నేతలు మాత్రం ఈ విషయాన్ని గుర్తించలేక తమ గుడ్డెద్దు చేలో పడిన తరహా రాజకీయాలు తాము చేసుకుటూ పోతున్నారు.మనుషుల్లో రకరకాల మనస్థత్వాలు ఉన్న వారు ఉంటారు. కోపంతో..కసితో..కక్షతో తాము ఏం చేస్తున్నామో తెలియని స్థితిలో నేరాలు చేసేవారు ఉంటారు. అలాంటి వాడొకడు..ద్రాక్షామంలో శివలింగాన్ని ధ్వంసం చేశాడు. ఓ పూజారిపై కోపంతో .. ఆ శివలింగాన్నిఆ పూజారి రోజూ పూజలు చేస్తాడన్న కారణంతో ఆ శివలింగాన్ని ధ్వంసం చేశాడు. అతను కూడా శివభక్తుడే .కానీ ద్వేషంతో అతని కళు మూసుకుపోయి ఘోరం చేశాడు. దానికి అతను శిక్ష అనుభవిస్తాడు. కానీ ఈ ఘటనతో రాజకీయం చేయాలనుకున్న వైసీపీ .. అంత కంటే పెద్ద తప్పిదం చేసింది. దేవుడికి జరగాల్సిన కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీన్ని రాజకీయం చేయాలనుకుంది.హిందూ దేవుళ్ల విషయంలో వైసీపీ ఎలాంటి జోక్యం చేసుకున్నా అది ఆ పార్టీకి పెను సమస్యగా మారుతుంది. ఆపార్టీ బ్యాక్ గ్రౌండ్ అలాంటిది. ఆ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో టీటీడీని ఎంత భ్రష్టుపట్టించారో మరో ఇరవై ఏళ్ల వరకూ హిందువులు మర్చిపోయారు. ఉద్ధృతంగా సాగిన మత మార్పిళ్లకు జగన్ ప్రభుత్వం ఎలా సహకరించిందో కూడా మర్చిపోరు. వైసీపీ నేతల్లో చాలా మంది హిందువులు ఉంటారు. దేవుడిపై అమితమైన భక్తిని చూపిస్తూ ఉంటారు. కానీ వారే దేవుడిని



దోపిడీ చేశారు. హిందూత్వాన్ని కించపరిచారు. ఇలాంటివన్నీ ప్రజల ముందు ఉన్నాయి. వైసీపీ నేతలు ఇప్పుడు తాము హిందూత్వాన్ని కాపాడుతామని.. కూటమి ప్రభుత్వంలో ఏదో జరిగిపోతుదని వస్తే ప్రజలు నమ్మరు. ఏమైనా చేసినా అది వైసీపీ నేతలే చేసి ఉంటారని అనుమానిస్తారు. వారి ఇమేజ్ అలాంటిది.వైసీపీ నేతలు దేవుడ్ని నమ్ముకోవాలి. ఏ దేవుడ్ని నమ్ముతారో ఆ దేవుడిక్ ప్రార్థనలు చేయాలి. పూజలు చేయాలి. కానీ రాజకీయం చేయకూడదు. వివాదాలు సృష్టించి రాజకీయం చేస్తే మొదటికే మోసం వస్తుంది. ఇప్పటికే వారు దేవుడికి చేసిన అన్యాయం అంతా ఇంతా కాదు. కర్మప్రకారం శిక్షలు అనుభవించాల్సిందే. ఆ శిక్షలు అనుభవిస్తున్నారు కూడా. అందుకే.. ఇప్పటికైనా తెలుసుకుని వైసీపీ నేతలు.. దేవుడిపై కుట్రలు చేయడం.. సంబంధం లేని అంశాలతో హిందూత్వాన్ని కించపరిచేలా చేయడం మానుకుంటే.. దేవుడి ఆగ్రహానికి గురి కాకుండా ఉంటారన్న సలహాలు సొంత పార్టీ నుంచే వస్తున్నాయి

# అడ్డంగా బుక్కైన ఎమ్మెల్యే

**తిరుపతి :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రాజకీయాల్లో కలకలం రేపిన జనసేన కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఏడాది కాలంగా మిస్టరీగా, రాజకీయ ఆరోపణల నడుమ సాగుతున్న ఈ కేసు విచారణలో చెన్నై పోలీసులు దూకుడు పెంచారు. ఈ హత్యతో సంబంధం ఉందన్న అనుమానాలు, మృతుడి వీడియో వాంగ్మూలం ఆధారంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని విచారించేందుకు చెన్నై పోలీసులు సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదే జరిగితే జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం ఖాయంగా కనిపిస్తోంది.ఈ కేసులో ప్రాథమికంగా జనసేన మాజీ ఇన్‌ఛార్జి కోట వినుత, ఆమె భర్త కోట చంద్రబాబులను నిందితులుగా భావించినప్పటికీ, మృతుడు రాయుడు చనిపోవడానికి ముందు చిత్రీకరించిన ఒక వీడియో ఇప్పుడు విచారణను మరో మలుపు తిప్పింది. సుమారు 19.42 నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియోలో రాయుడు సంచలన విషయాలను వెల్లడించారు. తనను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రలోభపెట్టారని, తన అనుచరుడు సుజిత్‌రెడ్డి ద్వారా సంప్రదింపులు జరిపారని రాయుడు ఆ వీడియోలో పేర్కొన్నట్లు సమాచారం. ముఖ్యంగా కోట దంపతులను రోడ్డు ప్రమాదంలో అంతమొందించాలని తనపై ఒత్తిడి తెచ్చినట్లు రాయుడు చెప్పడం గమనార్హం. ఈ వీడియోనే ఇప్పుడు ఎమ్మెల్యే మెడకు చుట్టుకునేలా కనిపిస్తోంది.గతంలో ఈ కేసులో అరెస్టయిన కోట వినుత, చంద్రబాబులు మొదటి నుంచి తాము నిర్దోషులమని వాదిస్తూనే ఉన్నారు. రాయుడు హత్యలో తమ ప్రమేయం లేదని, ఇదంతా రాజకీయ కుట్రలో భాగంగా తమను ఇరికించే ప్రయత్నమని వారు ఆరోపించారు. దీని వెనుక ఎమ్మెల్యే బొజ్జల హస్తం ఉందన్నది వారి ప్రధాన ఆరోపణ. ఇప్పుడు రాయుడి వీడియో బయటకు రావడం, అందులో బొజ్జల పేరు ప్రస్తావనకు రావడంతో కోట దంపతుల వాదనకు బలం చేకూరుతోంది. ఈ నేపథ్యంలోనే కోట దంపతుల వాంగ్మూలాన్ని, రాయుడి వీడియోను సాంకేతిక ఆధారంగా తీసుకుని చెన్నై పోలీసులు ఎమ్మెల్యేను విచారించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాళెం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు గతేడాది జులై 7న అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. జులై 7న అదృశ్యమైన రాయుడి మృతదేహం మరుసటి రోజు చెన్నైలోని కూవం నదిలో తేలింది. అప్పట్లో ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కేసు నమోదు చేసిన చెన్నై పోలీసులు దర్యాప్తు చేపట్టి కోట వినుత దంపతులతో పాటు వారి అనుచరులు గోపి, కారు డ్రైవర్ షేక్ దాసన్, శివకుమార్‌లను అరెస్టు చేశారు. అయితే, ఇది కేవలం వ్యక్తిగత కక్షల వల్ల జరిగిన హత్య కాదని, దీని వెనుక పెద్ద రాజకీయ హస్తం ఉందన్న అనుమానాలు అప్పట్లోనే వ్యక్తమయ్యాయి.ఈ కేసులో ఇటీవల జనసేనకే చెందిన పేట చంద్రశేఖర్‌ను పోలీసులు విచారించారు. ఆయన నుంచి సేకరించిన సమాచారం, రాయుడి వీడియో, కోట దంపతుల ఆరోపణలన్నింటినీ క్రోడీకరించుకున్న చెన్నై పోలీసులు.. తదుపరి చర్యగా ఎమ్మెల్యే బొజ్జలకు సమన్లు జారీ చేసే అవకాశం ఉంది. అయితే, బొజ్జల సుధీర్‌రెడ్డి మాత్రం ఈ ఆరోపణలను గతంలోనే ఖండించారు. రాయుడి హత్యతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కానీ, సాక్ష్యాధారాలు వేరేలా ఉండటంతో పోలీసుల చర్య ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరంగా మారింది.ఒక కార్యకర్త హత్య కేసులో ఏకంగా సిట్టింగ్ ఎమ్మెల్యే విచారణకు హాజరు కావాల్సి రావడం రాజకీయంగా ఆయనకు ఇబ్బందికర పరిణామమే. ఒకవేళ రాయుడు వీడియోలో పేర్కొన్నట్లుగా.. కోట దంపతుల హత్యకు కుట్ర జరిగిందని రుజువైతే, ఈ కేసు రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనం సృష్టిస్తుంది. ఇది కేవలం హత్య కేసుగానే కాకుండా, రాజకీయ ప్రత్యర్థులను అంతమొందించేందుకు జరిగిన కుట్రగా మారే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో చెన్నై పోలీసుల విచారణలో ఇంకెన్ని కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయో వేచి చూడాలి.

## కర్నాటక గాలి జనార్దన్‌రెడ్డిపై కాల్పుల కలకలం

-మొదటిపేజీ తరువాయి

ముందు కాలుమీద కాలు వేసుకుని కూర్చుని.. 'ఇక్కడే ఫ్లెక్సీ కడతాను' అని పట్టుబట్టాడు. దీంతో ఇరువర్గాల మధ్య గొడవ మొదలైంది. అదే సమయంలో గంగావతి నుంచి జనార్దన్‌రెడ్డి బళ్లారి ఇంటికి వచ్చారు. ఆయన్ను చూసి సతీశ్‌రెడ్డి తన అనుచరులను రెచ్చగొట్టాడు. ఫ్లెక్సీ కట్టేందుకు యత్నించడంతో జనార్దన్‌రెడ్డి అనుచరులు, సతీశ్‌రెడ్డి మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా పరస్పరం రాళ్ల దాడి చేసుకోవడంతో కొందరికి గాయాలయ్యాయి. గుంపును చెదరగొట్టేందుకు ఇద్దరి గన్‌మెన్ గాలిలోకి కాల్పులు జరిపారు. సతీశ్‌రెడ్డి ఓ గన్‌మన్ వద్ద తుపాకీ లాక్కుని.. జనార్దన్‌రెడ్డి వైపు రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. అయితే ఆయన తప్పించుకున్నారు. ఇదే సమయంలో ఇరువర్గాలూ కాల్పులకు దిగాయి. ఓ బుల్లెట్ తగిలి భరత్‌రెడ్డి వర్గానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ మరణించాడు. సతీశ్‌రెడ్డికి కూడా బుల్లెట్ గాయమైంది. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే బెంగళూరుకు తరలించారు. విషయం తెలుసుకున్న గాలి సన్నిహితుడు, మాజీ మంత్రి శ్రీరాములు, కంప్లి ఎమ్మెల్యే సురేశ్‌బాబు, గాలి సోమశేఖర్‌రెడ్డి, వారి అనుచరులు అక్కడకు చేరుకున్నారు. అయితే ఇరు వర్గాలనూ పోలీసులు చెదరగొట్టారు. గొడవ జరిగినపుడు ఎమ్మెల్యే భరత్‌రెడ్డి ఊరిలో లేరు. గొడవ గురించి తెలుసుకుని బళ్లారి వచ్చారు. అనుచరులతో ఎస్పీ సర్కిల్‌కు చేరుకున్నారు. తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు పెద్దఎత్తున రంగంలోకి దిగారు. పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిల్లర రౌడీలకు భయపడేది లేదు: జనార్దన్‌రెడ్డి

ఎమ్మెల్యే భరత్‌రెడ్డి, అతడి నాన్న సూర్యనారాయణరెడ్డి, సతీశ్‌రెడ్డి లాంటి చిల్లర రౌడీలకు భయపడేది లేదనీ, ఇలాంటి వాళ్లను ఎంతోమందిని చూశానని గాలి జనార్దన్‌రెడ్డి అన్నారు. తనపై కాల్పులు జరపగా.. పక్కనే పడిపోయిన బుల్లెట్‌ను ఆయన మీడియాకు చూపారు. వాల్మీకి విగ్రహం ఏర్పాటు పేరుతో భరత్‌రెడ్డి అనవసర రాద్ధాంతం చేస్తున్నాడన్నారు. బళ్లారిలో విచ్చలవిడిగా మట్కా, పేకాట. గంజాయి విక్రయాలు, రౌడీయిజం నడిపిస్తున్నాడని.. ఎమ్మెల్యే వేధింపులు భరించలేక పలువురు పోలీసులు బదిలీ చేయించుకుని వెళ్లిపోయారని చెప్పారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బీజేపీ నాయకులను.. ముఖ్యంగా తనను టార్గెట్ చేసి, హత్య చేయించాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు

## దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి అగ్రస్థానం

-మొదటిపేజీ తరువాయి

ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 11.5% అధికం. ఇందులో సింహభాగం, అంటే 51.2% పెట్టుబడులు కేవలం ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రలోనే కేంద్రీకృతమయ్యాయి. ఈ మూడింటిలోనూ ఏపీ తిరుగులేని ఆధిపత్యంతో మొదటి స్థానంలో నిలవడం విశేషం.

**లోకేశ్ ఏమన్నారంటే...!**

ఈ అద్భుతమైన విజయంపై రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఇతరులను అందుకోవడం లేదు, వారిని దాటి ముందుకు దూసుకుపోతోంది. స్థిరమైన సంస్కరణలు, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం, పెట్టుబడిదారులకు స్పష్టమైన భరోసా ఇవ్వడం వల్లే ఈ అసాధారణ ఫలితం సాధ్యమైంది. పారదర్శకమైన విధానాలతో కూడిన వాతావరణాన్ని సృష్టించడం, పరిశ్రమలకు పెద్దపీట వేయడం, చెప్పిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంపైనే మా ప్రభుత్వం దృష్టి సారించింది" అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారుల స్నేహపూర్వక పాలన, అనుమతులలో వేగం, రంగాల వారీగా ప్రత్యేక విధానాలు, మౌలిక సదుపాయాలపై భారీగా దృష్టి పెట్టడమే ఈ విజయానికి కారణమని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. ముఖ్యంగా ఓడరేవులు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్, ఇంధన, డిజిటల్ రంగాలలో మౌలిక వసతులను బలోపేతం చేయడం కలిసొచ్చింది. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో ప్రభుత్వం నిరంతరం జరుపుతున్న చర్చలు, స్థిరమైన విధానాలు, వేగవంతమైన పాలన కారణంగా తయారీ, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మౌలిక సదుపాయాల రంగాలలో భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయి. "వచ్చే ప్రతి పెట్టుబడి క్షేత్రస్థాయిలో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు, మన ప్రజలకు ఆర్థిక అవకాశాలుగా మారాలి. పెట్టుబడిదారులతో దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించడం, ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తాం" అని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ ప్రదర్శనతో, భారతదేశ తదుపరి పారిశ్రామిక వృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఒక కీలక చోదకశక్తిగా, పోటీతత్వ పాలనకు ఒక ప్రమాణికంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

## భూ వివాదాల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

-మొదటిపేజీ తరువాయి

9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇవాళ ఏపీ వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేలాది గ్రామాల్లో సంబరంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మొదలైందని తెలిపారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న వాటిని పంపిణీ చేస్తోండటంతో ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**భూ సమస్యల పరిష్కారం..**

గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వివాదాలు లేని స్థలాలను కూడా రీ సర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదం చేశారని మండిపడ్డారు. భూమే ప్రాణంగా బతికే రైతన్నలకు భూ సమస్యలు లేకుండా చేయడం మన లక్ష్యమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని అన్నారు. పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు నాటి పాలకులు రూ.22 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం మన ప్రథమ కర్తవ్యం కావాలని సూచించారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్థిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని ఆదేశించారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువగా చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## కొండగట్టు క్షేత్రానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్

-మొదటిపేజీ తరువాయి

ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు.గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్ ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు(ఢ్ణ టబఅం) మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. ఈ నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్(ఘ్ఖుఋఅ ఖుశ్రీఋఅ) సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# విజయవాడ అభివృద్ధిలో ముస్లిం సామాజిక వర్గం ముఖ్య భూమిక పోషించింది





**- ఎంపి కేశినేని శివనాథ్**

**- లబ్బీపేట లో పునర్నిర్మించిన మస్జీద్ లో తొలి నమాజ్, దువా కార్యక్రమం**

**అంకుశం ప్రతినిధి విజయవాడ జనవరి 2:** విజయవాడ అభివృద్దిలో ముస్లిం సామాజిక వర్గం ముఖ్య భూమిక పోషించింది. విజయవాడ అభివృద్దికి ఆటోమొబైల్ ఇండస్ట్రీ ఏ విధంగా దోహదపడిందో..ఆ రంగంలో ఎక్కువగా వున్న ముస్లిం సామాజిక వర్గం కూడా విజయవాడ అభివ ృద్దికి దోహదం చేసిందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. లబ్బీపేట లోని డాక్టర్ వై.వి.రావు హాస్పటల్ రోడ్ లో జమాఅతే అహ్లె హదీస్ ఆధ్వర్యం లో పున్నర్మిర్మాణం జరిగిన మస్జీద్ లో తొలి నమాజు, దువా, ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరయ్యారు. వీరికి జమాఅతే అహ్లె హదీస్ అద్యక్షుడు నజీర్ అహ్మద్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షిబ్లీ తో పాటు మత పెద్దలు స్వాగతం పలికారు.

నాలుగు అంతస్తుల మస్జీద్ భవనాన్ని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పూర్తిగా పరిశీలించారు. అనంతరం మౌలానా హాఫీజ్ అబ్దుల్ వహీద్ (ఉమ్రి) మదాని ను ఎంపీ కేశినేని ,ఎమ్మెల్యే గద్దె శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇంత అందమైన మస్జీద్ ను నిర్మించిన కమిటీ సభ్యులు, నిర్మాణానికి సహకరించిన దాతలకు అభినందనలు తెలిపారు. మస్జీద్ భవనంలోని నాలుగవ అంతస్తు ను సిల్క్ డెవలప్మెంట్ సెంటర్ కు కేటాయించటం పై హర్షం వ్యక్తంచేశారు. సిల్క్ డెవలప్మెంట్ సెంటర్ అభివ ృద్ది కోసం మస్జీద్ కమిటీ సభ్యులకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాఅతే అహ్లె హదీస్ అద్యక్షుడు నజీర్ అహ్మద్, సెక్రటరీ రిజ్వానుల్లా హురేషి లతో పాటు మత పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం





**- గుండ్లపల్లిలో మంత్రి పయ్యావుల కేశవ్ "ప్రజాదర్బార్"**

**- : ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి**

**- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**అంకుశం న్యూస్అనంతపురం, జనవరి 02 :**

- ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని బెలుగుప్ప మండలం గుండ్లపల్లి గ్రామంలోని మంజునాథ కల్యాణ మండపంలో రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు.

- ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమకూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసిందన్నారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగిందని, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ కు న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపిన ధర్మవరం టీడీపీ నాయకులు సందా రాఘవ...



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 2:** నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ను ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సందా రాఘవ మంత్రి కార్యాలయం లో కలుసుకుని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి నూతన సంవత్సర శుభాకాంక్షలు


**- కలెక్టరేట్ కు వెళ్లిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**- నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చ**



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 2:** అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్ వెళ్లి కలెక్టర్ ఛాంబర్ లో ఆయన్ని కలిశారు. టీడీపీ నాయకులతో కలిసి శాలువాతో సత్కరించి, పూలమొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇటు కలెక్టర్ కూడా ఎమ్మెల్యేకు నూతన సంవత్సర తెలిపారు. అనంతరం అర్బన్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. నగరంలో ప్రధానంగా ఉన్న సమస్యలు, ఈ ఏడాది చేపట్టబోయే కార్యక్రమాల గురించి కలెక్టర్ ఆనంద్ తో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చర్చించారు.

## జి. విజయ్ కుమార్ కు టీడీపీ నేతల సత్కారం!



**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 2:** ధర్మవరం నియోజకవర్గం టీడీపీ నాయకులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జి. విజయ్ కుమార్ కు నూతన సంవత్సరం సందర్భంగా ధర్మవరం టీడీపీ నాయకులు ఫణి కుమార్ నాగూర్ హుసేన్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమస్యల్ని పరిష్కరించడమే మా తొలి ప్రాధాన్యత..

**- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం**



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 2:** ప్రతి శుక్రవారం మీకోసం అందుబాటులో ఉంటాం.. ప్రజా దర్బార్ కార్యాలయంలో మీరు ఇచ్చే అర్జీకి తాము పరిష్కారం చూపిస్తామని.. ప్రజలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఎమ్మెల్యేతో తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రతి ఒక్కరితో ఆయన ఓపిగ్గా మాట్లాడుతూ అర్జీలు స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 765అర్జీలు రాగా.. ఇందులో 644 సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. మరో 87అర్జీల పరిష్కారం కోసం అధికారులు పని చేస్తున్నారన్నారు. ప్రతి శుక్రవారం తాము అందుబాటులో ఉంటామని.. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమతో చెప్పవచ్చున్నారు. ప్రజలకు బాధ్యతగా పని చేయడమే తమ మొదటి ప్రాధాన్యత అన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే టీడీపీ సానుభూతిపరులకు సంబంధించిన పింఛన్లు ఇతర ప్రభుత్వ పథకాలు రద్దు చేశారన్నారు. దీనిపై ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా పరిష్కారం చూపలేదన్నారు. కానీ తాము అధికారంలో వచ్చిన వెంటనే వీటిని మళ్లీ పునరుద్ధరిస్తున్నామన్నారు. రాష్ట్రంతో పాటు అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఐదు సంతకాలు కీలకమైన హామీల పై చేశారన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని.. విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఎంతో మంది పరిశ్రమల స్థాపన కోసం ముందుకొచ్చారన్నారు. 16లక్షలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరుగుతోందని.. ఇప్పటికే 130కోట్ల రూపాయలతో అభివ ృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. 30ఏళ్లుగా ప్రజలకు ఇబ్బందిగా ఉన్న డంపింగ్ యార్డులో చెత్తను క్లియర్ చేసి అక్కడ పార్కు ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, టిడిపి నాయకులు కోణంకి గంగారం, సుధాకర్ యాదవ్, సరిపూటి రమణ, ఫిరోజ్ అహ్మద్, సాకే లక్ష్మీనరసింహ, నెట్టెం బాలకృష్ణ , మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల జనవరి 2:** టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు చొప్పున విరాళం శుక్రవారం అందింది. హైదరాబాద్ కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో శ్రీ వంగల హర్షవర్ధన్ రూ.10,00,000 శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి నేలబొట్ల శుభ సౌజన్య రూ. 10,00,000లు శ్రీ బాలాజీ ఆరోగ్యం వరప్రసాదిని స్కీం కు డీడీలను అందజేశారు. ఈ మేరకు రూ. 20 లక్షల డిడిలను టిటిడి చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు శుక్రవారం ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల ఛైర్మన్ బీ ఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- రీ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ రూప్లా నాయక్**



**రాప్తాడు అంకుశం న్యూస్ జనవరి 2:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రూప్లానాయక్ తెలిపారు. గొందిరెడ్డిపల్లి గ్రామంలో రెండవ విడత భూముల రీసర్వే ప్రక్రియను టాస్కోర్స్ డివిజనల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ గుప్తా, రీసర్వే పనులను శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ, మండల సర్వేయర్ రామాంజనేయులు, ఎంపీటీసీ కె.జాఫర్ తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాల క్రితం సర్వే చేసిన భూముల వల్ల హద్దులు మారి రైతులు ఇబ్బందులు ఎదురవుతుండడంతో ప్రభుత్వ రికార్డులలో భూమి వివరాలు కచ్చితంగా నమోదు చేసివారికి స్పష్టమైన భూ హక్కులు కల్పించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. దీనివల్ల భూమి క్రయ విక్రయాలు సులభతరమవుతాయన్నారు. అదేవిధంగా కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయడం వల్ల పారదర్శకత పెరుగుతుందన్నారు. కొన్ని సందర్భాల్లో భూ విస్తీర్ణం తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రభుత్వం వాటిని సరిదిద్దే ప్రయత్నాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సచివాలయం సర్వేయర్లు సాయి, రామకృష్ణ, యదుకృష్ణ, నాయకులు పుల్లలరేవు అక్కులప్ప, గోపాల్, కాకర్ల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గంలో పూల నాగరాజు ఘన స్వాగతం

**దశభుజ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**టిడిపి నాయకులు, కార్యకర్తల అభిమానం మరువలేనన్న పూల నాగరాజు**



**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 2:** అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు గారికి రాయదుర్గం పట్టణంలో ఘన స్వాగతం పలికారు. అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడిగా అయిన తర్వాత మొదటిసారిగా పూల నాగరాజు మొదటిసారి రాయదుర్గంకి వెళ్లారు. రాయదుర్గం పట్టణంలో టీడీపీ నాయకులు పూల నాగరాజు గారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా రాయదుర్గం పట్టణంలోని దశ భుజ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాయదుర్గంలోని పూల నాగరాజు నివాసంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజలందరికీ పూల నాగరాజు గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ బోజన సదుపాయం ఏర్పాటు చేశారు. తనపై ఇంతటి అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి పూల నాగరాజు గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు గారు, జిల్లా కార్యదర్శి కురుబ ప్రశాంతి గారు, జిల్లా టిడిపి కోశాధికారి మహబూబ్ భాష, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే చంద్రన్న లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలే లక్ష్యం :
- నాగినాయన చెరువులో నూతన పాస్ బుక్ లు పంపిణీ చేసిన మంత్రి సవిత





**అంకుశం ప్రతినిధిసోమందేపల్లి/శ్రీసత్యసాయి :జనవరి 2** పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర వేసి రైతుల హక్కులు పరిరక్షించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. ప్రచార యావతో పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపైనా జగన్ రెడ్డి తన బొమ్మను వేసుకుని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కుంభకోణాలంటేనే జగన్ అని తీవ్రంగా మండిపడ్డారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు భూమి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో హామీల్లో భాగంగా పట్టాదారు పాస్ బుక్ లపై జగన్ ఫొటో తొలగించి, రైతుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రను ముద్రించి, నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామన్నారు. పాస్ బుక్ లపై జగన్ ఫొటో ఉండడంతో రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇపుడా ఇబ్బందులన్నీ తొలగిపోయాయన్నారు. జిల్లాలో 31,368 మంది రైతులకు నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలు**

అంతకుముందు నూతన పాస్ బుక్ ల పంపిణీ సందరరేగా మంత్రి సవిత మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలన్నదే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన, రీ సర్వే తప్పుల తడకగా సాగడం వల్ల భూ సమస్యలపై అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్ ల పేరుతో భూ సమస్యలకు పరిష్కారాలు చూపుతున్నామన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి కావడం వల్ల జిల్లాకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో కలెక్టర్, జేసీలు విశేష క ృషి చేస్తున్నారని కొనియాడుతూ, వారితో పాటు కింది స్థాయి సిబ్బంది కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సవిత తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు అధికారులు కూడా సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, రెవెన్యూ అధికారులు, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, భారీ సంఖ్యలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

# అనంత రాంనగర్ లో రూ.1.25కోట్లతో సీసీరోడ్డు, డ్రైనేజీకి భూమి పూజ

- ఏడేళ్ల సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామన్న ఎమ్మెల్యే





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 2:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో పలు కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ భూమి పూజ చేశారు గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం.. టిడిపి సానుభూతిపరులు ఉన్న కాలనీలను పూర్తిగా విస్మరించిందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ఇందుకు ఉదాహరణ నగరంలోని రామ్ నగర్ అని ఆయన చెప్పారు. రాంనగర్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆయన డ్రైనేజీలు, సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కోటి 25 లక్షలతో ఈ పనులు ప్రారంభించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడేళ్లుగా ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. వర్షం వచ్చిందంటే పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరేదన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా డ్రైనేజీలు, సిసి రోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. రాంనగర్లో ఎక్కువగా టిడిపి సానుభూతిపరులు ఉన్నారని అందుకే ఈ ప్రాంతాన్ని వైసిపి నాయకులు పూర్తిగా విస్మరించారన్నారు. ఒక్క అభివ ృద్ధి కార్యక్రమం కూడా ఇక్కడ జరగలేదన్నారు. మేయర్ తన సొంత డివిజన్ ని కూడా అభివృద్ధి చేసుకోలేకపోయారన్నారు. ఈ ఒక్క నెలలోనే రూ.2కోట్లతో రాంనగర్ లో పనులు ప్రారంభించామన్నారు. తాము పింఛన్లు ఇచ్చేందుకు పలు కాలనీలకు వెళ్తున్న సమయంలో 20 ఏళ్లుగా తాము ఎమ్మెల్యేని చూడలేదని ప్రజలు చెప్పడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. దీని బట్టే వైసీపీ నాయకులు నగరంలో ఎలా పాలించారన్నది అర్థమవుతోందన్నారు. ఇప్పటికే నగరంలో రూ.130 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సంస్థ సభ్యుడు కోనంకి గంగారామ్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, అనిల్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు దాదా ఖలందర్, ఫిరోజ్ అహ్మద్, సరిపూటి సూర్యనారాయణ, నెట్టెం బాలకృష్ణ,, కాయగూరల శ్రీధర్, పొట్లూరి కేశవ నాయుడు, సాకే లక్ష్మీనరసింహ, బోయపాటి బాలప్ప, భక్తవత్సలం నాయుడు, కదిరప్ప, మోహన్ కుమార్, వడ్డే భవాని, ఈడిగ నాగభూషణం, సికిందర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పుట్టపర్తి నియోజవర్గం లో ఎక్కడా రెవిన్యూ సమస్యలు ఉండకూడదు.

- పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి.
- రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి జనవరి 2:** ప్రతి రైతు మొహాల్లో ఆనందం కనిపించేలా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఆమడగూరు మండలం చీకరేవుల వాండ్లపల్లి లో రీ సర్వేలో భాగంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఆస్తి విషయాల్లో కొన్ని కుటుంబాల మధ్య బంధాలు తగ్గిపోయి కుటుంబానికి పూర్తిగా దూరమైపోతున్నాయని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటినీ పూర్తిగా అరికట్టే బాధ్యత రెవెన్యూ అధికారులకు మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలోని రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎక్కడా రెవెన్యూ సమస్యలు లేకుండా చేయాలని అందుకు రెవిన్యూ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో పారదర్శకంగా రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతును రాజు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎవరి ఆస్తి వారికే హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకం రైతులకు అందిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ప్రతి రైతు పాస్ పుస్తకాల్లో జగన్ ఫోటోను ముద్రించి ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. జగన్ పాలనలో ల్యాండ్ టైటిల్ యాక్టు తీసుకొచ్చి ఆస్తులకు భద్రత లేకుండా చేసే ప్రయత్నం చేయడంతో రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ విషయాన్ని అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ జగన్ ప్రభుత్వం అలాగే ముందుకు పోయిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తీసుకొచ్చిన టైటిల్ యాక్ట్ ను రద్దు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే రెండో సంతకంతో వాటిని రద్దు చేశారని గుర్తు చేశారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు సంబంధించిన ఆస్తులు వారికే చెందే విధంగా ప్రభుత్వం నూతన పాస్ పుస్తకాల్లో ఎలాంటి ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్ర తో వీటిని మంజూరు చేస్తోందని పేర్కొన్నారు. ఎవరి భూమి వారికే హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం నిజమైన రైతులకు న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. 2026లో రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలని నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.క్షేత్రస్థాయిలో రెవిన్యూ అధికారులు రైతులను ఇబ్బంది పెట్టకుండా తక్షణం ఆ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ వివాదాలకు స్వస్తి పలకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. . అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా రైతులతో అర్జీలు స్వీకరించారు. అనంతరం నూతన పాస్ పుస్తకాలను రైతులకు వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమడ గూరు సహకార సొసైటీ అధ్యక్షులు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమా పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోండి!

ధర్మవరం ఎల్. ఐ. సి. బ్రాంచ్ మేనేజర్ విజయశేఖర్




**అంకుశం న్యూస్ ధర్మవరం జనవరి 2:** ప్రస్తుతం ఎల్ ఐ సి సంస్థ దేశంలో అగ్రగామి గా ఉందని కొందరు ప్రయివేట్ బీమా సంస్థ లు ఈ కేంద్ర ప్రభుత్వ భీమా సంస్థ పై లేని పోని వి అమాయక ప్రజలకు చెప్పి మోసం చేస్తున్నాయని ధర్మవరం ఎల్ ఐ సి బ్రాంచ్ మేనేజర్ విజయశేఖర్ పేర్కొన్నారు. జీవన్ లాబ్, జీవన్ ఉమా వంటి పథకాలు ప్రయోజన కరమైనవి ఈ జీవిత భీమా లో ఉన్నాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అత్యంత ఉత్సాహం తో ఎల్ ఐ సి పాలసీలు చేస్తున్న సి ఎం క్లబ్ మెంబర్ సంద్ర రమేష్ ను ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ విజయ శేఖర్ ప్రత్యేక ప్రశంస తో సత్కరించారు.మిగతా ఎల్ ఐ సి ఎజెంట్లు అందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అభినందించారు.

## విజయవాడలోఎలివేటెడ్ కారిడార్‌లు, ఫ్లై ఓవర్లు అవసరం :

- ఎంపీ కేశినేని శివనాథ్
- నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, మోర్త్ ప్రాజెక్ట్ డైరెక్టర్ల తో సమీక్షా సమావేశం
- సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర, ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధులు



**అంకుశం ప్రతినిధి విజయవాడ జనవరి 2:** ఎన్టీఆర్ జిల్లాలోని నేషనల్ హైవే సమస్యలన్నీ తర్వలోనే పరిష్కారం అవుతాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. మచిలీపట్నంలోని ఎంపీ వల్లభనేని బాలశౌరి కార్యాలయంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, మోర్త్ ప్రాజెక్ట్ డైరెక్టర్ల తో శుక్రవారం ఉమ్మడి క ృషా?జిల్లా ప్రజాప్రతినిధులు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, మోర్త్ ప్రాజెక్ట్ డైరెక్టర్ల తో ఎంపీ కేశినేని శివనాథ్, ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, మండలి బుద్ధప్రసాద్, కాగిత క ృష? ప్రసాద్, వర్ల కుమార్ రాజా, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ ఉమ్మడి జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి పై చర్చించారు. విజయవాడ కృష్ణలంక ప్రాంత వాసులు రోడ్డు దాటే సమయంలో తరచూ ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో, విజయవాడ కొత్త బస్టాండ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ పార్క్ నుంచి బెంజ్ సర్కిల్ వరకు జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాల్సిన అవసరం ఉందని మరియు కనకదుర్గమ్మ వారధి వద్ద హైదరాబాద్ , చెన్నై , కొల్ కత్తా నుంచి వచ్చే వాళ్లకి ఎలివేటెడ్ కారిడార్ నుంచి ఎగ్జిట్, ఎంట్రీ ఇవ్వాల్సిందిగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రతిపాదించారు. అలాగే బెంజ్ సర్కిల్ నుంచి గోసాల వరకు సుమారు 10 కిలోమీటర్ల పొడవున ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. అదేవిధంగా ఎన్.హెచ్-65 నుంచి ఎన్.హెచ్-16 ను కలుపుతూ కంకిపాడు నుంచి కేసరిపల్లి, నిడమానూరు నుంచి పోరంకి, తాడిగడప నుంచి ఎనికెపాడు వరకు మూడు స్పర్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలపై కూడా సమీక్ష సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఎన్టీఆర్ జిల్లా ప్రజల రవాణా అవసరాలు, రోడ్డు భద్రత, నగర ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనలు చేశామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అమరావతి, గుంటూరు, హైదరాబాద్ వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం నగర ట్రాఫిక్‌లోకి ప్రవేశించకుండా ప్రయాణం సులభంగా సాగేందుకు, గన్నవరం నియోజకవర్గం కేసరిపల్లి గ్రామం నుంచి ముస్తాబాదు మీదుగా జక్కులనెక్కలం, వెస్ట్ బైపాస్‌లోని వెదురుపావులూరు టోల్ ప్లాజా వద్ద కలుపుతూ మరియు ఇదే మార్గాన్ని రామవర్పపాడు జంక్షన్ వరకు కూడా కలిపే విధంగా కొత్త ప్రతిపాదిత రహదారి నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. దీని ద్వారా విజయవాడ నగర ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు, చిన్న అవుట్ వైపు ఆరు కిలోమీటర్లు వెనక్కి వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రయాణం సులభమవుతుందని ఎంపీ వివరించారు.

## 3న శ్రీ కోదండ రామాలయంలో అష్టోత్తర శతకలశాభిషేకం


**అంకుశం న్యూస్ తిరుపతి జనవరి 2:** తిరుపతి శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో జనవరి 3వ తేదీ పౌర్ణమి సందర్భంగా అష్టోత్తర శతకలశాభిషేకం వైభవంగా జరుగనుంది. ఆలయంలో ఉదయం 9 గంటలకు ఈ సేవ నిర్వహిస్తారు. భక్తులు ఒక్కొక్కరు రూ.50/- చెల్లించి ఈ సేవలో పాల్గొనవచ్చు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. అక్కడినుంచి శ్రీరామచంద్ర పుష్కరిణికి తీసుకెళ్లి ఆస్థానం చేపడతారు. ఆ తరువాత పుష్కరిణి హారతి నిర్వహిస్తారు.

**జనవరి 4న కల్యాణోత్సవం**

శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో జనవరి 4వ తేదీ స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. శ్రీరామచంద్రమూర్తి జన్మించిన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం 11 గంటలకు కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ.500/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఉత్తరీయం, రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు శ్రీసీత లక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. అక్కడినుంచి శ్రీరామచంద్ర పుష్కరిణికి తీసుకెళ్లి ఊంజల్‌సేవ చేపడతారు. కల్యాణోత్సవంలో పాల్గొనే గ ృహస్తులు సంప్రదాయ వస్త్రధారణలో రావాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

## క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమి పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో లభ్యం

- తహశీల్దార్ బి.విజయకుమారి




**రాప్తాడు అంకుశం న్యూస్ జనవరి 2:** రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లోని రైతులకు పంపిణీ చేస్తున్న కొత్త పట్టాదారు పాసుపుస్తకాలపై ఉన్న చేయడం వల్ల క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే రైతు భూమి పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో లభ్యమవుతాయని తహశీల్దార్ బి.విజయకుమారి తెలిపారు. గంగలకుంట గ్రామంలో శుక్రవారం టిడిపి ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ, రీసర్వే డిటి కృష్ణ, కొత్త పాశు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు ఇస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముద్రితమయ్యాయన్నారు. కొత్త పాసుపుస్తకాలు పంపిణీ చేయడానికి ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ రామాంజనేయులు, వీఆర్ఓ సాయి, డీలర్ గంగాధర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 3న పౌర్ణమి గరుడసేవ రద్దు

**అంకుశం న్యూస్ తిరుమల జనవరి 2:** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 3వ తేదీన పౌర్ణమి గరుడసేవను టిటిడి రద్దు చేసింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు జరుగుతున్న కారణంగా టీటీడీ పౌర్ణమి గరుడసేవ రద్దు చేసింది.